నూతనోత్సాహంతో పనిచేయాలి

నూతన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 26: డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన వారు నిబద్ధతతో, సమాజంపట్ల బాధ్యతతో ఉత్సాహంగా విధులు నిర్వర్తించాలని, నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. నూతన ఉపాధ్యాయులతో ఆయన శనివారం కొత్తగూడెంలో జిల్లా విద్యా శిక్షణా కేంద్రం కొత్తగూడెంలో సమావేశమయ్యారు. అనేక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు జిల్లా అధికార యంత్రాంగం బాధ్యత తీసుకుంటున్నదని అన్నారు. పిల్లల నమోదు పెంచడంలో, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో నిబద్ధత చూపాలని కోరారు. డీఈవో వెంకటేశ్వరచారి, ఎంఈవోలు డాక్టర్ ప్రభుదయాళ్, సతీష్‌కుమార్, సైదులు, నాగరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెదురు, మునగతో 'లాభాల' సాగు

పాల్వంచ రూరల్: అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 26: రైతులు 'లాభాల' సాగుపై దృష్టి సారించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కోరారు. మునగ, వెదురుతోనే ఇది సాధ్యమవుతుందనిఅన్నారు. మునగ, వెదురు సాగు లాభాలపై స్థానిక రైతు వేదికలో రైతులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సాగు ప్రయోజనాలపై కలెక్టర్ విడుదల చేసిన వీడియోను చూపించారు. ఆయన మాట్లాడుతూ.. అతి తక్కువ వ్యయంతో మునగ, వెదురు సాగు చేపట్టవచ్చని చెప్పారు. ఎకరాకు రూ.20,000 లోపు మాత్రమే ఖర్చవుతుందని చెప్పారు. వీటిని సాగు చేయదలిచిన చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం ఈజీఎస్ ద్వారా విత్తనాలు, సబ్సిడీలు ఇస్తుందని చెప్పారు.

పాల్వంచ రూరల్, అక్టోబర్ 26: మునగ, వెదురు సాగు ప్రయోజనాలపై మండలంలోని పాండురంగాపురం, పాండురంగాపురం తండా, తవిశెలగూడెం పంచాయతీల్లో రైతులకు ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

జూలూరుపాడు, అక్టోబర్ 26: మునగ సాగుపై మండలంలోని కాకర్ల గ్రామ సమీపంలోని రైతు వేదికలో రైతులకు ఇన్‌చార్జ్ ఎంపీడీవో తాళ్లూరి రవి శనివారం అవగాహన కల్పించారు.

సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు : ఎమ్మెల్యే తెల్లం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

చర్ల, అక్టోబర్ 26: రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతువేదికలో జరిగిన మండలస్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికంగా ఎవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. సమావేశంలో తహసీల్దార్ మొగిలి శ్రీనివాసరావు, ఎంపీడీవో సైదయ్య, అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పర్ణశాల, అక్టోబర్ 26: దుమ్ముగూడెం మండలం చిన్నబండ్రేవు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ పంపిణీ చేశారు. రాములు రూ.56 వేలు, వెంకటేశ్వర్లు రూ.9 వేలు చెక్కులను అందజేశారు. మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు సుధాకర్, వెంకటేశ్వర్లు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

WANTED

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

ఉద్యోగ అవకాశాలు

★ శ్రీరామ్ ఫైనాన్స్, ఖమ్మం జిల్లా నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. విద్యార్హత : ఏదైన డిగ్రీ, వయస్సు : 25సం॥లు, (మార్కెటింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వయస్సు : 30సం॥ల లోపు) సెల్ : 9676184025
KMM-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'రక్త' నివాళి..!

పాల్వంచ: రక్తదానం చేస్తున్న డీఎస్పీ

అశ్వారావుపేట:దాతలకు జ్యూస్ అందిస్తున్న సీఐ

మణుగూరు టౌన్ : రక్తదానం చేస్తున్న పోలీసులు

ఇల్లెందు: రక్తదానం చేస్తున్న సీఐలు

కొందరు ఉంటారు.. భౌతికంగా ఈ లోకాన్ని వీడినప్పటికీ 'అమరులు'గా (మరణం లేని వారు)గా మన హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతారు. వీరిని స్మరించుకునే సందర్భంలో వారి విగ్రహాలు/చిత్రపటాలకు పూల దండలు వేస్తాం, వినమ్రంగా నమస్కరిస్తాం. కానీ, పదిమందికీ ప్రయోజనం కలిగించేలా కూడా నివాళి అర్పించవచ్చంటూ ఎస్పీ రోహిత్‌రాజు ఆచరణాత్మకంగా నిరూపించారు. శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో తలమునకలైన అనేకమంది పోలీస్ అధికారులు, సిబ్బంది.. ముష్కరుల తూటాలతోనో, మందుగుండు పేల్లుళ్లతోనో అమరులయ్యారు. వారందరినీ వినమ్రంగా స్మరించుకుంటూ పోలీస్ శాఖ వినూత్నంగా 'రక్త' నివాళి అర్పించింది. రక్తం చిందించిన పోలీస్ అమర వీరులకు.. రక్తదానంతో నివాళి అర్పించింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ రోహిత్‌రాజు పిలుపుతో శనివారం రక్తదాన శిబిరాలు జరిగాయి. ఇల్లెందులో డీఎస్పీ చంద్రబాను, సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, ఎల్.రవీందర్, ఎస్సైలు బి.సూర్య, పోగుల సురేష్; పాల్వంచలో డీఎస్పీ సతీష్‌కుమార్, సీఐ వినయ్, ఎస్సై సుమన్; అశ్వారావుపేటలో సీఐ కరుణాకర్, ఎస్సైలు యయాతి రాజు (అశ్వారావుపేట), సాయి కిషోర్ రెడ్డి (దమ్మపేట) పాల్గొన్నారు.

మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మణుగూరు పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సబ్ డివిజన్ పోలీసులు రక్తదానం చేశారు. సీఐలు సతీష్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై తిరుపతి, ఈ శిబిరాన్ని మాజీ జడ్పీటీసీ పోశం నరసింహారావు, కుర్రి నాగేశ్వరరావు, ముత్యం బాబు, ప్రభుదాస్, హేమంతరావు, అక్కి నరసింహారావు, మడి వీరన్నబాబు, ముద్దంగుల కృష్ణ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌కు డీఎస్పీ సన్మానం

ఆటో డ్రైవర్‌ను సన్మానిస్తున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు, అక్టోబర్ 26: స్థానిక కరెంట్ ఆఫీస్ సెంటర్‌కు చెందిన ఆటో డ్రైవర్ బచ్చల నరేష్‌ను డీఎస్పీ చంద్రభాను శనివారం శాలువా కప్పి సన్మానించారు. స్థానిక జేకే కాలనీకి చెందిన పోరండ్ల నెహ్రూ-సుభద్ర దంపతులు శుక్రవారం సాయంత్రం 6.00 గంటల సమయంలో ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపాన రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా పర్స్ పడిపోయింది. వారు గమనించలేదు. అందులో రూ.10,000 ఉంది. కొద్ది సేపటి తర్వాత, అదే దారిలో వెళ్తున్న ఆటో డ్రైవర్ బచ్చల నరేష్‌కు రోడ్డుపై పర్స్ కనిపించింది. ఆయన దానిని తీసి చూశారు. అందులో డబ్బు ఉంది. ఆయన నేరుగా ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ వద్దకు వెళ్లి, తనకు పర్స్ దొరికిందంటూ దానిని ఇచ్చారు. సరిగ్గా అదే సమయంలో అక్కడకు పోరండ్ల నెహ్రూ వచ్చారు. తమ పర్సు పోయిందని, అందులో పదివేల రూపాయలు ఉన్నాయని చెప్పారు. ఆ పర్సు అతనిదేనని నిర్ధారించుకున్న సీఐ, దానిని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను ద్వారా నెహ్రూకు అప్పగించారు. నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ బచ్చల నరేష్‌ను డీఎస్పీ అభినందించి, శాలువా కప్పి సన్మానించారు. ఎస్సై బి.సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఐటీసీ యాజమాన్యం న్యాయం చేయాలి

పురుగుమందు డబ్బాతో మహిళా రైతు రత్తమ్మ

బూర్గంపహాడ్, అక్టోబర్ 26: ఐటీసీ యాజమాన్యం న్యాయం చేయాలని ఓ మహిళా రైతు పురుగుమందు డబ్బాతో ఆందోళన చేసిన ఘటన మండల పరిధిలోని ఇరవెండిలో శనివారం చోటు చేసుకుంది. ఇరవెండికి చెందిన గిరిజన మహిళా రైతు నూకా రత్తమ్మ తన పొలంలో పైపులైను వేస్తుండగా శుక్రవారం రాత్రి కుటుంబసభ్యులతో కలిసి అడ్డుకున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన రత్తమ్మపై గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, ఐటీసీ పైపులైను పనులు చేస్తున్న సిబ్బంది దౌర్జన్యానికి దిగి బెదిరించారని బాధితురాలు వాపోయింది. దీంతో శనివారం బాధిత మహిళ పురుగుమందు డబ్బాతో ఆత్మహత్య చేసుకుంటానని ఆందోళనకు దిగింది. తమ పొలంలో పైపులైను వేయకుండా ఆపుతున్నామని, ఐటీసీ యాజమాన్యం తమకు ఎలాంటి న్యాయం చేయకుండా పైపులైను వేస్తున్నారని, నష్టపరిహారంపై ఐటీసీ యాజమాన్యంతో మాట్లాడనీయకుండా స్థానికంగా ఉన్న వ్యక్తులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.

చేప పిల్లల పంపిణీ

చేప పిల్లలను పంపిణీ చేస్తున్న మత్స్యశాఖ సిబ్బంది

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 26: మండలంలోని మత్స్య సంఘాల సభ్యులకు జిల్లా మత్స్య శాఖ అధికారి మహ్మద్ ఇంతియాజ్ శనివారం చేప పిల్లలను పంపిణీ చేశారు. ఎంపీవో షబ్నా తదితరులు పాల్గొన్నారు.

'చిల్లర కౌంటర్లను మూసివేయించాలి'

టేకులపల్లి, అక్టోబర్ 26: పత్తి చిల్లర కౌంటర్లను ప్రభుత్వం మూసివేయించాలని సీపీఐ-ఎంఎల్ (మాస్ లైన్) మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి కోరారు. ఆయన శనివారం టేకులపల్లిలో మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.. అన్ని పంటలకు మద్దతు ధర, రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

31 నుంచి వాలీబాల్ టోర్నమెంట్

దుమ్ముగూడెం, అక్టోబర్ 26: మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెంలో కొర్సా రమేష్ జ్ఞాపకార్థం కుమ్రం భీం యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 31, నవంబర్ 1 వరకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు 30వ తేదీలోగా తమ జట్టు పేర్లు కమిటీకి తెలపాలని, ప్రథమ బహుమతి రూ.15వేలు, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.7500, షీల్డ్, తృతీయ బహుమతి రూ.3500, షీల్డ్, చతుర్థ బహుమతి రూ.2 వేలు, షీల్డ్ అందించబడతాయని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు కొర్సా నర్సింహారావు 6300038154, పాయం సుమంత్ 7981524194ను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

సంక్షేమ పథకాల అమలుకు వినతి

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 26: పంచాయతీ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షమ పథకాలు అందేలా చూడాలని కోరుతూ తహసీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు మండల పంచాయతీ కార్మిక సంఘం నాయకులు శనివారం వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, సంఘం నాయకులు వెంకటప్పయ్య, నర్సింహారావు, నాగభూషణం, రాంబాబు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

'కుడా'తో సమగ్రాభివృద్ధి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 26: కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటు సమీప గ్రామాలు సమగ్రాభివృద్ధి సాధిస్తాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు. ఆయన శనివారం కొత్తగూడెంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కుడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 177 జారీ చేసిందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జేఎన్‌టీయూ లాగా కేఎస్ఎంను అటానమస్ యూనివర్సిటీగా చేసేందుకు, 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు, వెయ్యి ఎకరాల్లో జూ పార్క్ ఏర్పాటుకు, పర్యాటకాభివృద్ధికి, విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కొత్తగూడెం-పాల్వంచ బైపాస్ రోడ్డుకు రూ.కోటి మంజూరైనట్లు చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు.

చెక్కులు అందజేత

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 26: నియోజకవర్గంలోని 166 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం కొత్తగూడెంలో అందజేశారు. కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశానికి ఆహ్వానం

పాల్వంచ, అక్టోబర్ 26: ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి అక్టోబర్ 31వ తేదీ నాటికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐ కో-ఆర్డినేటర్ జి.భాస్కర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 98668 06532 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

ఎమ్మెల్యే కోరం అభినందన

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 26: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే 5 ఓసీకి ఫైవ్ స్టార్ రేటింగ్ లభించడంపై ఎమ్మెల్యే కోరం కనకయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆయన శనివారం జీఎం జాన్ ఆనంద్‌ను కలిసి అభినందించారు.

పాఠశాల తనిఖీ

చండ్రుగొండ, అక్టోబర్ 26: మడలంలోని తిప్పనపల్లి గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో సత్యనారాయణ శనివారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామార్థ్యాన్ని పరీక్షించారు. హెచ్ఎం ఇస్లావత్ వీరన్న, ఉపాధ్యాయుడు నాను పాల్గొన్నారు.

వేతనాల చెల్లింపునకు వినతి

దమ్మపేట రూరల్, అక్టోబర్ 26: అంగన్‌వాడీ టీచర్లకు వేతన బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు గండుగులపల్లిలోని నివాసంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శనివారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు పిట్టల అర్జున్ (సీఐటీయూ), సూరమ్మ, జ్యోతి, వెంకటేశ్వరమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పట్టాభూమి ఆక్రమణకు కుట్ర

అశ్వాపురం, అక్టోబర్ 26: తమ్ముడి వారసత్వ పట్టాభూమిని సోదరుడు ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఘటన ఆమెర్ధ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటన పోలీసు ఫిర్యాదు మేరకు శనివారం వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలో నివాసం ఉంటున్న గుడవర్తి సత్యనారాయణకు ఆమెర్ధ రెవెన్యూ పరిధిలో పట్టాభూమి ఉంది. ఈ భూమిలో ఆయన జామాయిల్ తోట పెంపకం చేపడుతుండగా తన అన్న గుడవర్తి జనార్ధనరావు తన భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టి భూమిని పూర్తిగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయమై ఆమెర్ధ పంచాయతీ కార్యదర్శి అనూషను వివరణ కోరగా.. అక్రమ ఇంటి నిర్మాణం చేపడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వారికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

పశువైద్యాధికారిగా జెట్టి వివేక్

పశువైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న వివేక్

ఆళ్ళపల్లి, అక్టోబర్ 26: ఆళ్ళపల్లి మండల పశువైద్యాధికారిగా జెట్టి వివేక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పశువులకు ప్రభుత్వం అందించే టీకాలు, మందులు సరైన సమయంలో వేసి పశువులు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సహాయకులు రమేష్, సిబ్బంది సుధాకర్, నారాయణ, సూజత, సంపత్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 26: భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా సుజాత

సుజాత

పాల్వంచ, అక్టోబర్ 26: పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా సుజాత నియమితులయ్యారు. ఆమె కామారెడ్డి నుంచి ఇక్కడకు వచ్చారు. మూడు నెలల క్రితమే పాల్వంచకు కమిషనర్‌గా వచ్చిన డాకు నాయక్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు బదిలీ అయ్యారు.

'అయోడిన్'పై అవగాహన

విద్యార్థులకు వివరిస్తున్న ఏన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ మధువరుణ్

జూలూరుపాడు, అక్టోబర్ 26: అయోడిన్‌పై స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరుణ్ శనివారం అవగాహన కల్పించారు. అయోడిన్ లోపిస్తే థైరాయిడ్ గ్రంధి పనితీరు మందగిస్తుందన్నారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. డాక్టర్ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో రామకృష్ణ, హెచ్ఎస్ రత్నకుమార్, కేజీబీవీ ఎస్‌వో పద్మజ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, అక్టోబర్ 26: శరీరంలో అయోడిన్ లోపిస్తే కలిగే అనర్థాలపై స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ శనివారం అవగాహన కల్పించారు. వైద్య పరీక్షలు చేశారు. ప్రిన్సిపాల్ సంతు, వైద్య సిబ్బంది దేవా, నాగబండి వెంకటేశ్వర్లు, సులోచన, చంద్రకళ, భవాని, లక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

'ఉపాధి' రికార్డులపై అసంతృప్తి

సామాజిక తనిఖీలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవి

టేకులపల్లి, అక్టోబర్ 26: ఉపాధి హామీ పథకం పనుల రికార్డుల నిర్వహణపై జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన నిర్వహించారు. వర్క్ ఫైల్స్‌ను 21 డాక్యుమెంట్లతో పూర్తి స్థాయిలో నిర్వహించని సాంకేతిక సహాయకులను మందలించారు. మస్టర్ల కొట్టివేతలు ఉండకూడదన్నారు. మొత్తం 575 పనులకుగాను రూ.5,03,43,385 ఖర్చయినట్లు చెప్పారు. ఎస్‌టీఎం సాయి జ్ఞానేందర్, జిల్లా విజిలెన్స్ అధికారి రమణ, ఎంపీడీవో రవీందర్‌రావు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ప్రకాష్, ఎంపీవో గణేష్ గాంధీ, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఎ.రమేష్, ఏపీవో కాలంగి శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఐను కలిసిన ప్రభుత్వ డ్రైవర్ల సంఘం

ఎంవీఐను సత్కరిస్తున్న తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం బాధ్యులు

భద్రాచలం, అక్టోబర్ 26: భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్యను శనివారం కార్యాలయంలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు రాఘవులు సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే డ్రైవర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా అధికారులు చెప్పినట్లు నడుచుకుని విధుల్లో అంకిత భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాఘవులు, కోకన్వీనర్ నాగరాజు, సభ్యులు భిక్షం, వెంకట్రామిరెడ్డి, జామ్‌లాల్, మర్నాద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

మణుగూరు టౌన్, అక్టోబర్ 26: ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 5న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆటో అడ్డాల వద్ద జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. చదువుకున్న యువత ఉపాధి లేక అనేక మంది ఆటోలను కొనుక్కొని ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఆర్ వెంకట్, శంకర్, మూర్తిజా, బోహెల్ షావలి, రాజేష్, ప్రసాద్, రాజయ్య, సూర్యనారాయణ మూర్తి, వెంకటేశ్వర్లు, అబ్బాస్, చారి, రాములు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.